క్లుప్తంగా

వృథాగా తాగునీరు..



మాగనూర్: మండలంలోని గ్రామ చెరువు సమీపంలో ఎన్‌హెచ్–167 పక్కన మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నాలుగు రోజులుగా చెరువులోకి తాగునీరు వృథాగా పోతున్న పట్టించుకునే వారు లేరని ప్రజలు వాపోతున్నారు. పైపులైన్ పగిలి పోవడంతో సుమారుగా మాగనూర్, కృష్ణా మండలాల్లోని 40గ్రామాలకు పైగా తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఒక వైపు వేసవి కాలంలో తాగునీటి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మిషన్ భగీరథ అధికారులు స్పందించి పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఆటలు ఆడండి.. ఆరోగ్యంగా ఉండండి



మక్తల్: ప్రతి ఒక్కరూ ఆటలు ఆడి.. ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యంగా ఉన్నప్పుడే మనిషి ఎదైనా సాధించగలమని జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలం అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు.. వేసవి శిక్షణ శిబిరంలో దాదాపు వందమంది విద్యార్థులు వేసవి శిక్షణ నేర్చుకుని జాతీయ, రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ జయమ్మ, స్వప్న, రూప, అనిత, అంబ్రేష్ పాల్గొన్నారు.

కూలి రూ.600 చెల్లించాలి



ఆత్మకూర్: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని తిప్పుడంపల్లిలో ఉపాధిహామీ కూలీలతో సమావేశమయ్యారు. గడిచిన పదేళ్లలో బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ పథకానికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపును కుదిస్తూ వస్తుందని మండిపడ్డారు. పథకాన్ని పూర్తిగా ఎత్తివేసేందుకు కార్యచరణ రూపొందిస్తున్నారని ఆరోపించారు. ప్రతిఒక్కరికీ జాబ్‌కార్డు ఇవ్వాలని, 200 రోజుల పని కల్పించడంతో పాటు పనిప్రదేశాల్లో టెంట్లు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

ఆత్మకూర్: ప్రపంచ దేశాలు మెచ్చిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆవిష్కరించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడంతో పాటు బీజేపీని ఓడించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని సీపీఐ జిల్లాకార్యదర్శి విజయరాములు అన్నారు. మంగళవారం ఆత్మకూర్ మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా సీపీఐ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశంలో విభజించు పాలించు అనే చందంగా మోదీ పాలన కొనసాగుతుందని దుయ్యబట్టారు. రైతులను, కార్మికులను, ప్రజలను పక్కనబెట్టి అదానీ, అంబానీలకు రెడ్‌కార్పెట్ పరుస్తూ రూ.లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసి ప్రజల సొమ్మును లూటీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీహరి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, మండల కార్యదర్శి రాబర్ట్, నాయకులు రవీందర్, కుతుబ్, నర్సింహశెట్టి, మల్లేష్, ఖాజపీర్, రఫీఖ్ తదితరులు ఉన్నారు.

అమరచింత: మతోన్మాద నినాదంతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యం గెలిపించుకుందామని సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం అన్నారు. మండలంలోని నాగల్‌కడ్మూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు మల్లేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, లక్ష్మీనారాయణశెట్టి, మల్లేష్, వెంకటేష్, అంజి పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: పేదలకు అధిక ధరల భారం మోపిన బీజేపీని గద్దె దించాలంటే ఇండియా కూటమిని గెలిపించాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గోపాలకృష్ణ కోరారు.

ఒండ్రుమట్టి తరలించేదెలా?

- వ్యవసాయ పొలాలకు దారి కరువు
- పట్టించుకోని అధికారులు
- ఆందోళన చెందుతున్న రైతులు
- 'ఉపాధి' కోల్పోతున్న కూలీలు



మల్‌రెడ్డిపల్లి చెరువు నుంచి ఒండ్రుమట్టిని తరలించిన రైతు పొలం

దామరగిద్ద: చెరువులు పూడికతో ఇటు చెరువులో వర్షం నీటి సామర్థ్యం పెరగడంతోపాటు పూడిక తీసిన మట్టిని రైతుల పంటపొలాలకు వేసుకోవడంతో నేలలు ఒండ్రుమట్టితో సారవంతమవుతాయి. వేసవికాలం కావడంతో రైతులు పంట పొలాలను చదును చేస్తు, నేలసారాన్ని పెంచుకునేందుకు చెరువుల్లో నీళ్ల ఇంకిపోగా ఉచితంగా లభించే ఒండ్రు మట్టి తరలించేందకు ఆసక్తి చూపుతున్నారు. రెండేళ్లుగా వర్షాలు సమృదిద్దిగా కురిసి చెరువుల్లో నీరింకిపోక పావడంతో ఒండ్రు మట్టి తరలించలేదు. ఈ ఏడాది చెరువులు ఎండి మట్టి తరలించేందుకు అవకాశం ఉన్నా, అడ్డంకులతో దామరగిద్ద కొత్త చెరువు నుంచి సమీప రైతులు మట్టిని తరలించేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

కొత్త చెరువు మట్టి తరలింపునకు అడ్డంకులు..

మండల కేంద్రమైన దామరగిద్ద రెవెన్యు గ్రామ పరిధిలోని కొత్త చెరువు పూడికతీత పనులు నెల రోజుల క్రితం నుంచి ఈజీఎస్ ద్వారా చేపట్టారు. ఉపాధి కూలీలు పూడిక తీసిన మట్టిని రైతులు అద్దె ట్రాక్టర్ల తమ పంట పొలాలకు తరలించేవారు. ఇలా చేయడంతో కేవలం ఉపాధి కూలీలు ఒక రోజుకు పూడిక తీయగలిగే ఐదు, పది ట్రాక్టర్ల మట్టిని మాత్రమే తక్కుమంది రైతులు తీసుకెళ్తున్నారు. వర్షాకాలం సమీపిస్తుండటంతో సకాలంలో పంట పొలాలకు మట్టిని తరలించాలంటే కూలీలతోపాటు రైతులు సొంత ఖర్చులతో జేసీబీలతో ట్రాక్టర్‌లకు మట్టిని నింపుకునేందుకు అధికారులు అనుమతులివ్వాలని కోరుతున్నారు.

మట్టి తరలించకుండా బాట మూసివేత..

దామరగిద్ద కొత్త చెరువు నుంచి ఇదే రెవెన్యు గ్రామ పరిధిలోని దామరగిద్ద, మద్దెల్‌బీడ్, దామరగిద్ద తాండ రైతులు ఉన్నారు. చెరువుకు సమీపపొలాల మద్దెల్‌బీడ్ రైతులు మట్టిని తమ పొలాల తరలించకుండా చెరువుకు వెళ్లేదారిలో ఓ రైతు తమపొలం మీదుగా బాట వదలనంటూ ట్రాక్టర్ల వెళ్లకుండా బాటకు రాళ్లువేసి అడ్డుకోవడంతో పలువురు రైతులు మట్టిని తరలించే అవకాశం లేకుండా పోయింది. కూలీలతో మట్టిని తరలిస్తున్న రైతులు బాటలను అడ్డుకోవడంతో తమ పొలాలకు మట్టిని తరలించలేక రైతులు ఘర్షణపడే అవకాశాలు లేక పోలేదు. అధికారులు స్పందించి చెరువులోని ఒండ్రుమట్టిని రైతులు తీసుకెళ్లేలా సహకరించాలని కోరుతున్నారు.

మట్టి తరలించేదుకు సహకరించాలి..



గత రెండు రోజులు చెరువు మట్టిని కూలీల ద్వారా ట్రాక్టర్‌లకు నింపి అరెకరం పొలానికి ఒండ్రుమట్టిని వేసుకున్నాం. చెరువు పక్కనే పొలాలు ఉన్న రైతులు ఏళ్లుగా ఉన్న బాటను అడ్డుకుంటూ తనపొలం మీదుగా ఉన్న దారిని నిలిపివేయడంతో చెరువుకు వెళ్లేందుకు మార్గం లేక ఒండ్రుమట్టిని పొలాలకు వేసుకోలేక పోతున్నాం. అధికారులు చెరువు మట్టి తరలించేదుకు సహకరించాలి.

-కుర్వ వెంకటప్ప, మద్దెల్‌బీడ్

మల్‌రెడ్డిపల్లి చెరువు నుంచి..



తమ పొలానికి కొత్త చెరువు కూత వేటు దూరంలో ఉంది. దామరగిద్దకు చెందిన రైతులు సహకరించక అడ్డుకోవడంతో మల్ రెడ్డిపల్లి చెరువునుంచి ఒండ్రుమట్టిని ట్రాక్టర్‌తో తెచ్చుకొని పొలానికి వేసుకున్నాం. తమ లాంటి రైతులు స్వచ్ఛందంగా చెరువు పూడిక తీసి ఒండ్రు మట్టిని సొంత ఖర్చులతో పంట పొలాలకు వేసుకునేందుకు సహకరించడం లేదు.

- కుర్వ బస్సప్ప, దామరగిద్ద రైతు

ఒండ్రుమట్టిని తీసుకెళ్లొచ్చు

పంట పొలాలను సారవంతం చేసుకునేందుకు చెరువుల్లోని ఒండ్రుమట్టిని రైతులు తీసుకెళ్లొచ్చు. కలెక్టర్ ఆదేశాలతో రైతులను ఒండ్రుమట్టిని తీసుకెళ్లేందుకు అనుమతిస్తున్నాం. రైతులు బాటను నిలిపివేసిన విషయం తన దృష్టికి రాలేదు. రైతులు ఒకరికొకరు సహకరించుకోవాలి. చెరువు పూడిక తీయడంతో వర్షం నీరు అధికంగా నిలిచి భూగర్భజలాలు పెరిగే అవకాశం ఉంటుంది.

-జయరాములు, తహసీల్దార్, దామరగిద్ద

సీఎం సమక్షంలో చేరిక..

మద్దూరు: సీఎం రేవంత్, కొడంగల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి సమక్షంలో వివిధ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని సీఎం, తిరుపతిరెడ్డి నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు.. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి గెలుపునకు కృషిచేయాలని సూచించారు. నియోజకవర్గాన్ని దేశంలోనే మాడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే బాధ్యత మాదని వారు తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో సీత్యానాయక్ తాండా సర్పంచ్ శంకర్‌నాయక్, కొత్తపల్లి మాజీ సర్పంచ్ ఎంకప్పగౌడ్, యాదవసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేష్, మద్దూరు అధ్యక్షుడు మల్లేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ. మహిమూద్, వడ్డేర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్‌రాములు, వీరితోపాటు మరో వంద మంది కార్యకర్తలు పార్టీలో చేరినట్లు మండల అధ్యక్షుడు నర్సింహ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతిరెడ్డి, అశోక్, యాదగిరి, రమేష్ రెడ్డి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో సీఎం రేవంత్ రెడ్డి

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యం



భూత్పూర్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, వనజ

మక్తల్: ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంట్లో సౌభాగ్యం ఉంటుందని మహబూబ్‌నగర్ జెడ్పీచైర్‌పర్సన్, మాజీ ఎమ్మెల్యే స్వర్ణాసుధాకర్‌రెడ్డి, పేట జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ వనజమ్మ అన్నారు. సీఎం రేవంత్ హయాంలోనే రైతులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. మంగళవారం రైతుల ఖాతాలో రైతుబంధు వేయడంపై మండలంలోని భూత్పూర్‌లో సీఎం రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పాలమూరు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ వనజ, మాజీ జెడ్పీటీసీ బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హ న్మంతు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్‌కుమా ర్, ఆంజనేయులుగౌడ్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ కుర్మయ్యగౌడ్ పాల్గొన్నారు. అలాగే పాలమూరు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపు ఖాయమని మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయాగ్రామాలో ఇంటింటా ప్రచారం చేసి హస్తం గుర్తుకు ఓటువేయాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ నర్సింహులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్‌కుమార్, మాజీ ఎంపీటీసీ కోళ్ల వెంకటేష్, ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.



మక్తల్‌లో ప్రచారం చేస్తున్నకాంగ్రెస్ నాయకులు

మాగనూర్: కాంగ్రెస్‌తోనే దేశ, రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరుతు ఇంటింటి ప్రచారం చేసి మాట్లాడారు.. కృష్ణయ్య, వాకిటి శ్రీనివాసులు, ఉదయ్‌కుమార్, దండు సత్యనారాయణ, వేణుగోపాల్, గడ్డం నరేష్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

మరికల్: ప్రతిపక్షాల పార్టీలు కాంగ్రెస్ గెలుపును అడ్డుకోలేరని మండల ఓబీసీ జిల్లా చైర్మన్ కృష్ణయ్య, జిల్లా నాయకులు సూర్యమోహన్, మండల అధ్యక్షుడు వీరన్న అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం చేసి మాట్లాడారు.. కార్యక్రమంలో ఎంపీటీసీ గోపాల్, రామకృష్ణ, ఆంజనేయులు, చెన్నయ్య, హరిష్, మొగులప్ప, వినితమ్మ, చిన్నబాలు, అశోక్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని పులిమామిడిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నాయకులు పల్లె రాఘవరెడ్డి, రాజు, వెంకట్, హన్మంతు పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని కున్సిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజప్పగౌడ, మాజీ సర్పంచ్ ఆంజప్పగౌడ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. మన ప్రాంతం మరింతా అభివృద్ధి చెందాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో తమ అభ్యర్థి వంశీచంద్డిని గెలిపించాలని కోరారు. నాయకులు పిట్టల్ సిద్దప్ప, శివప్ప సౌకార్, అలిగేరి శివ, పల్లె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలం కేంద్రంలోని దామరగిద్ద, కాన్‌కుర్తి, మద్దెల్‌బీడ్ అన్నాసాగర్ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మద్దెల్‌బీడ్‌లో కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాఫ్ నాగరాజ్ పాల్గొని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.



మాగనూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రిజర్వేషన్లను పరిరక్షించుకుందాం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్)/స్టేషన్ మహబూబ్ నగర్: దేశంలో అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు బదివుల్లాబేగ్, ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ, పట్టణ అధ్యక్షుడు ముస్తాక్, నాయకులు భూపతి, వెంకట్, సుమన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. పార్టీ నిర్ణయం మేరకు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులు చల్లా వంశీచంద్‌రెడ్డి, డాక్టర్ మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం బతకాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలన్నా, రిజర్వేషన్లను పరిరక్షించుకోవాలన్నా కాంగ్రెస్‌ని గెలిపించాలని కోరారు.

రాజలక్ష్మికి డాక్టరేట్ ప్రదానం

మహబూబ్‌నగర్ న్యూటౌన్: పల్లెమోనికాలనీకి చెందిన ఎం. రాజలక్ష్మికి ఆంగ్ల సాహిత్యంలో ఉస్మానియా యూనివర్సిటీ మంగళవారం డాక్టరేట్ ప్రదానం చేసింది. యూనివర్సిటీ ఆంగ్ల విభాగం అధ్యాపకులు డాక్టర్ బి.అశోక్ పర్యవేక్షణలో ఆమె చేసిన అధ్యయనానికి గానూ డాక్టరేట్ వరించినట్లు వివరించారు. ప్రస్తుతం ఆమె తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, ఆంగ్ల విభాగం అధిపతిగా పనిచేస్తున్నారు.

బీఆర్‌ఎస్ పార్టీకి పలువురి రాజీనామా

అమరచింత: బీఆర్‌ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు పదవులకు రాజీనామా చేస్తున్నామని బీఆర్‌ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు మహిపాల్‌తో పాటు 15మంది నాయకులు తెలిపారు. పదేళ్లుగా పార్టీలో చురుకుగా పనిచేస్తున్న తమను కాదని మండలం మొత్తంలో నలుగురు వ్యక్తులకే ప్రాధాన్యత ఇస్తూ కష్టపడిన వారిని నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. ఈవిషయాన్ని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అంతే కాకుండా దళిత బంధు, బీసీ బంధు, ఇతర పథకాల మంజూరు వ్యవహారంలో లబ్ధిదారులను నుంచి డబ్బులు వసూలు చేస్తు అర్హులను విస్మరించారని, కార్యకర్తలకు లబ్ధి చేకూర్చలేదని దుయ్యబట్టారు.

పేకాట స్థావరంపై దాడి

కొత్తకోట రూరల్: పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ముగ్గురిని అరెస్ట్ చేయడంతో పాటు వారి నుంచి నగదు, మూడు సెల్‌ఫోన్లు, బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. కొత్తకోట ఎస్‌ఐ మంజునాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సంకిరెడ్డిపల్లి శివారులో కొంతకాలంగా పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం ఎస్‌ఐ సిబ్బందితో కలిసి దాడి చేయగా రాజేష్ రెడ్డి, కుమ్మరి సత్యం, రాజుగౌడ్ దొరికారు. వారి నుంచి రూ.17,400 నగదుతో పాటు మూడు సెల్‌ఫోన్లు, మూడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. పోలీసులు వస్తున్నారనే సమాచారం తెలుసుకున్న మరికొందరు పేకాటరాయుళ్లు పారిపోరిపోయారని, వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేస్తామని ఎస్‌ఐ తెలిపారు.



దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

మద్దూరు: దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని డీకే. అరుణ తెలిపారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు.. కొత్తపల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని డమ్మి ఈవీఎం మిషన్ చూయించారు. పాలమూరుకోసం అరుణమ్మ, దేశం కోసం మోదీని గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసినా సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ.. దేశం కోసం మోదీని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మదన్, శంకర్, వెంకటయ్య, భవాని, చందు, విజయభాస్కర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సాయిలు, రఘు పాల్గొన్నారు.



కొత్తపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న డీకే. అరుణ

కోస్గి: పాలమూరు బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు మంగళవారం మున్సిపల్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని కాలనీల్లో ఇంటింటికి తిరుగుతూ అన్నివర్గాల అభివృద్ధికోసం కేంద్రంలో ప్రధాని మోదీ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు నాగులపల్లి వెంకట్రాములు, ప్రశాంత్, భరత్‌గౌడ్, డాకూ బాల్‌రాజ్, రమేష్, మల్లేష్, పద్మా, సుభాష్ పాల్గొన్నారు.

మక్తల్: పాలమూరు బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే. అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని వారు ఇంటింటికీ తిరిగి డీకే. అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. అలాగే మండంలోని చిట్యాల, పంచదేవ్‌పాడు గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కర్ని స్వామి, మండల అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రతాప్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ అఖిల రెడ్డి, కర్నిస్వామి, నర్సింహారెడ్డి, చంద్రశేఖర్, మంజునాథ్ పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలో బీజేపీ నేతలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అలాగే అడవిసత్యవార్‌లో నిర్వహించిన ప్రచారంలో బీజేపీ సీనియర్ నాయకులు భరతసింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. అభివృద్ధికి అండగా నిలబడాలని, ఎంపీగా డీకే అరుణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మరికల్: నరేంద్రమోదీ మరోసారి ప్రధాని కావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని బీజేపీ జిల్లా నాయకులు తిరుపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వారు ఇంటింటి తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో రమేష్, రామేశ్వర్ రెడ్డి, వీరరాఘవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని పెద్దజట్రంలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ఎంపీ అభ్యర్థి డీకే. అరుణను గెలిపించాలని వారు కోరారు. బీజేపీ ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కిరణ్‌కుమార్, నాయకులు గౌరిశంకర్, రామేశ్వర్‌రెడ్డి, హన్మంతు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం బీజేపీ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు సత్తి సత్యనారాయణ మాట్లాడుతూ.. ఎంపీ అభ్యర్థి డీకే అరుణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



కోస్గిలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



మక్తల్‌లో

బీఆర్‌ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం



ఊట్కూరులో ఉపాధికూలీలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం



కోస్గిలో ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు

ఊట్కూరు: కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల ప్రభుత్వం అని బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రచారంలో భాగంగా మండలంలో కొనసాగుతున్న ఉపాధి కూలీతో మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను నెరువేరుస్తామని ప్రగల్భాలు పలికి అధికారం చేపట్టిన ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. కేసీఆర్ హయాంలో గ్రామాలు, పట్టణాలలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని తెలిపారు. ప్రతి ఒక్కరు కారుగుర్తుకు ఓటు వేసి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎన్నికల ఇన్‌చార్జి మహమ్మద్‌సలీం, బీఆర్‌ఎస్ నాయకులు అరవింద్ కుమార్, లక్ష్మారెడ్డి, శివారెడ్డి, వడ్ల మోనప్ప, వెంకటేష్‌గౌడ్, కుమ్మరి బాలప్ప, గంగాధర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మన్నెం శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మంగళవారం పట్టణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకుడు డీకే రాములు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారం నిర్వహించారు. పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మరికల్: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నెం శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, రామస్వామి, హనిమ్‌రెడ్డి అన్నారు. మంగళవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ అభ్యర్థి మన్నెం శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. రవి, కృష్ణారెడ్డి, అనంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాలకిష్ట, మాసన్న పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలో పలు గ్రామాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి ఇంటింటి తిరిగి బీఆర్‌ఎస్ సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాయకులు హుసేనప్ప, జమీల్ అహ్మద్, శంకర్‌గౌడ్, ఖజాన్‌గౌడ్, మొగులప్ప పాల్గొన్నారు.

దామరగిద్ద: కారు గుర్తుకు ఓటేసే బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని మండల అధ్యక్షుడు సుభాష్, భీమయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, ఎంపీపీ నర్సప్ప అన్నారు. ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కృష్ణా: పేదలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మన్నెం శ్రీనివాస్‌రెడ్డికి ఓట్లువేసి గెలిపించాలని బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకుడు రాజుల ఆశిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు గజ్జి ఆంజనేయులు, అంబ్రేష్, సంతోష్, శివప్ప, కొంకల్ వెంకటేష్, శంకకరప్ప, తిమ్మప్ప పాల్గొన్నారు.



గుడెబల్లూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భక్తిశ్రద్ధలతో చండీహోమం



మీనాంబరం ఆలయంలో పల్లకీసేవ

జడ్చర్ల టౌన్: అమావాస్య పురస్కరించుకుని లోక కల్యాణార్థం స్థానిక శ్రీగిరిక్షేత్రం అష్టలక్ష్మి ఆలయంలో భక్తిశ్రద్ధలతో చండీహోమం నిర్వహించారు. ఆచార్య కృష్ణస్వామి నేతృత్వంలో అమ్మవారికి ముందుగా కుంకుమార్చన, పంచామృతాభిషేకం జరిపించారు. అనంతరం వేదమంత్రోచ్ఛరణాల మధ్య చండీహోమం చేశారు. అనంతరం అన్నదానం చేపట్టారు. బాదేపల్లి పెద్దగుట్ట వద్ద ఉన్న వీరభద్రస్వామి ఆలయంలోనూ అమావాస్య పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

పల్లకీసేవ

మాసశివరాత్రి పురస్కరించుకుని సోమవారం అర్ధరాత్రి మండలంలోని మీనాంబరం పరుసవేదీశ్వర ఆలయంలో పల్లకీసేవ, శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వేడుకలతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది.